విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 16 నవంబరు 2025 8 పేజీలు

తుఫాన్‌ను సమర్ధంగా ఎదుర్కొన్నాం

- భారీ నష్టం వాటిల్లకుండా ముందస్తుగా చర్యలు
- అధికారుల సమన్వయంతోనే ఎదుర్కొన్నాం
- మునుముందు ఇదే స్ఫూర్తితో పని చేయాలి
- అధికారులను అభినందించిన కలెక్టర్ ,ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సమగ్ర ప్రణాళిక, సమన్వయం, సమర్థ పర్యవేక్షణతో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. మొంథా తుఫాను సమయంలో జిల్లా యంత్రాంగం స్పందించిన తీరే దీనికి నిదర్శనమని చెప్పారు. తుఫాను సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చురుకుగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల ప్రదానోత్సవం శనివారం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియంలో జరిగింది. కలెక్టర్‌తో పాటు ఎస్పీ . హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ .ఆర్.గోపాలకృష్ణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విపత్తుల సమయంలో ఎదురైన పరిస్థితులను, అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ

తుఫాను సమయంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు పనిచేయటం వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. ప్రజల నుంచి ప్రశంసలు పొందడంతో పాటు మీ బిడ్డలకు కూడా స్ఫూర్తిగా నిలిచారు. ఇదే స్ఫూర్తిని ఇకముందు కూడా విధుల నిర్వహణలో చూపి ఇతరులకు మార్గద ర్శకంగా నిలవాలి ' అని పిలుపునిచ్చారు. ఎస్పీ మాట్లా డుతూ పోలీసు, రెవెన్యూ విభాగాల మధ్య మంచి సమన్వయం ఉండటం వలన క్షేత్రస్థాయి ఉద్యోగులు సకాలంలో స్పందించి పరిస్థితిని త్వరగా చక్కదిద్దినట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు, ఎన్నికల నిర్వహణ సమయంలో స్పందించిన తీరే ప్రభుత్వ యంత్రాంగ సామర్థ్యానికి నిదర్శనంగా ఉంటుందన్నారు. తాజా తుఫాను సమయంలో జిల్లా యంత్రాంగ శక్తి సామర్థ్యాలు నిరూపితమయ్యాయి అన్నారు. దీనిని ఒక అనుభవంగా తీసుకుని ప్రజలకు ఉత్తమ సేవలు అందించేలా మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డిఆర్ఓ .బి.చిన ఓబులేసు మాట్లాడుతూ కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ పరిస్థితిని నిశితంగా నిరంతరం గమనిస్తూ ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేయటం వలన ప్రజలకు సేవలు, బాధితులకు పరిహారం అందించడంలో ఎవరి నుంచీ ఎలాంటి విమర్శలు రాలేదన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ, ఆర్డీవోలతో పాటు జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు, సిబ్బందిని కలెక్టర్, ఎస్పీ సన్మానించి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

కదం తొక్కిన కార్మికులు...

విశాలాంధ్ర-ఒంగోలు: కనీస వేతనం అమలుతో పాటు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బానిస బ్రతుకుల నుంచి విముక్తి చేయాలని నినదిస్తూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు కదం తొక్కారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 15వ రాష్ట్రమహాసభలను పురస్కరించుకొని శనివారం నాడు ప్రకాశం జిల్లాఒంగోలులో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి 26 జిల్లాలకు చెందిన మున్సిపల్ కార్మిక సంఘ నేతలు, కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.మహాసభల సూచకంగా 15 జెండాలు చేతపట్టిన మహిళా కార్యకర్తలు అగ్రభాగాన కదలి రాగా రాష్ట్ర నలుమూలలకు చెందిన వివిధ సంస్కృతులను ప్రదర్శిస్తూ కళాకారుల ప్రదర్శనలతో ర్యాలీ సాగింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలను వ్యతిరేకిస్తూ.కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం సవరించిన పనిగంటల చట్టం రద్దు చేయాలని. వేతనాల పెంచాలని,డిమాండ్ చేస్తూ కార్మికులు నినదించారు. రాజకీయ వేధింపులు మానుకోవాలని,కార్మికుల అక్రమ తొలగింపు చర్యలు రద్దు చేయాలని కార్మికులు గళమెత్తారు. మున్సిపల్ కార్మికుల ర్యాలీకి సంఘీభావం ప్రకటిస్తూ పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు బొర్రా గోపిమూర్తి ర్యాలీ లో అగ్ర భాగాన నడిచారు.మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె నాగభూషణం, సిఐటియురాష్ట్ర ప్రధాన మిగతా 2 లో ...

గవర్నర్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కుమారుని వివాహ రిసెప్షన్‌కు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆదివారం విచ్చేయనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ శనివారం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి,భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు తెలిపారు.గవర్నర్ కాన్వాయ్ వచ్చు మార్గాన్ని,తిరిగి వెళ్ళు మార్గాన్ని,రిసెప్షన్ వేదికను,పార్కింగ్ ప్రదేశాలను,బస చేసే ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు.రిసెప్షన్‌కు వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని పోలీసు అధికారులను ఆదేశించారు.విఐపీ కాన్వాయ్ వచ్చు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు,బాపట్ల ఆర్డీవో గ్లోరియా,ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ,అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్,బాపట్ల రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత 8 లో..

మార్కాపురం జిల్లాను వెంటనే ప్రకటించాలి 3 లో..

లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం

కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట రిత్యా నేరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.లింగ నిర్ధారణ పరీక్షల నిషేధిత చట్టం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలె క్టరేట్‌లో జరిగింది. అనంతరం డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రొపరేటివ్ అథారిటీ మీటింగ్, ఏ ఆర్ టి అండ్ సరోగసి కమిటీ మీటింగ్‌ను ఆయన నిర్వహించారు.గర్భస్థ శిశు మర ణాలను వైద్యాధికారులు అరికట్టాలని కలెక్టర్ చెప్పారు.సమాజంలో స్త్రీ, పురుషుల నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత వైద్యాధి కారులపై ఉందన్నారు.ఇప్పటి వరకు ప్రతి 1,000 మంది జన్మిస్తే అందు లో పురుషులు ఒక వెయ్యి మంది ఉండగా,స్త్రీలు కేవలం 981 మంది మాత్రమే ఉంటున్నారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 75 స్కానింగ్ సెంటర్లు పని చేస్తున్నాయన్నారు. గర్భంలో శిశువు ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి స్కానింగ్ సెంటర్లు విరివిగా ఏర్పాట య్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు దుర్వినియోగం చేయ కుండా డెకాయ్ ఆపరేషన్ నిర్వహించాలన్నారు.ఇందు కొరకు నియమించిన కమిటీ బాధ్యతతో వ్యవ హరించాలన్నారు. వ్యాధిగ్రస్తులైన వితంతువుల కోసం జీవనోపాధి కార్యక్రమాలు చేపట్టి నందుకుగాను డాక్టర్ ఎ.డేవిడ్సన్ సౌందర రాజ్ సొలమన్‌కు గుంటూ రు మెడికల్ కాలేజీ జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎస్. విజయమ్మ,డిఐవో డాక్టర్ రత్నమన్మోహన్,డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ఇద్దరు ఉపాధ్యాయులకు రిమాండ్

విశాలాంధ్ర - సింగరాయకొండ : విద్యార్థులపై చెడుగా ప్రవర్తిస్తే చట్టపరైన చర్యలు తప్పవు అంటూ విద్యాబుద్ధులు నేర్పించే సంరక్షక ఉపాధ్యాయులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి బుద్ధి చెప్పిన సంఘటన సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. తీర ప్రాంతంలో ప్రతిష్మాత్మక ప్లస్ టు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న చదువుల కొలువులో ఉండే విద్యార్థినులపై ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న పిల్లి హజరత్తయ్య, చిరుమామిళ్ల మాధవరావు అనుచిత లైంగిక వేధింపులకు పాల్పడ్డారని అప్పటి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి మిగతా 2 లో ...

కదం తొక్కిన కార్మికులు...

మొదటి పేజీ తరువాయి

కార్యదర్శి సి హెచ్ నరసింగరావు, మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె ఉమామహేశ్వరరావు,మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి కల్పన, సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్ ర్యాలీ అగ్ర బాగాన నడిచారు.ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి బయలుదేరిన ప్రదర్శన హెడ్ పోస్టు ఆఫీస్, చర్చి సెంటర్, మిరియాల పాలెం సెంటర్, మస్తాన్ దర్గా, పాత మార్కెట్, బాపూజీ మార్కెట్, అద్దంకి బస్టాండ్, తులసిరామ్ సెంటర్, బస్టాండ్ నుంచి కొత్త మార్కెట్ సభా స్థలి వరకు చేరుకుంది. ర్యాలీ కి ఏపీ మెడికల్ రిప్రజంటేటివ్ అసోసియేషన్ చర్చి సెంటర్ వద్ద సంఘీ భావం వ్యక్తం చేస్తూ స్వాగతం పలికారు. ర్యాలీ లో సోషలిజం కు ప్రతీకగా ముండ్లమూరుకు చెందిన లెనిన్ వేషధారి గాలి వెంకటేశ్వర్లు(యర్రయ్య) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇదిలా ఉండగా కడప జిల్లాకు చెందిన కంచుపాటి కిషోర్ నాయకత్వంలో శ్రీరాములు, రవి, హరి, పవన్, అభిలాష్, చరణ్, అనిల్, అజయ్, కిరణ్ తదితరులు ప్రదర్శించిన గరడీ(ఫైర్ ప్రదర్శన), అనంతపురం కు చెందిన లక్ష్మి నరసమ్మ, నాగలక్ష్మి, మరియమ్మ, లక్ష్మి నారాయణ, నాగేంద్రం, మల్లేష్, వరలక్ష్మి తదితరులు తీన్ మార్ ప్రదర్శన, కోలాటం, డప్పు ప్రదర్శనలు ర్యాలీ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అలరించిన ప్రజానాట్యమండలి గేయాలు....

ర్యాలీ బహిరంగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్, అధ్యక్షులు భూతపాటి పేతురు, ఉపాధ్యక్షులు రాజారమేష్, మల్లెల సుజాత, గౌరవ అధ్యక్షులు ఉబ్బాకోటేశ్వరరావు, సుధాకర్, నగర కార్యదర్శి ఎస్ ఇంద్ర జ్యోతి తదితర కళాకారులు ఆలపించిన అభ్యుదయ గేయాలు అలరించాయి.

ఇద్దరు ఉపాధ్యాయులు పోక్సో కేసులో రిమాండ్

ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి ఆద్వర్యంలో సింగరాయకొండ మండల విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష అభియాన్‌లో పని చేసే అధికారితో త్రి సభ్య కమిటీని వేసి పాఠశాల స్థాయిలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులను విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోటీకల పూడి జయరాం పాఠశాల విద్యార్థినుల పై అక్కడ పని చేసే ఉపాధ్యాయుల కీచక చర్యల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరిన నేపద్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన త్రి సభ్య కమిటీ నివేదిక మేరకు సదరు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఊళ్ల పాలెం జడ్పి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్యయ్య పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఈ విషయంలో ప్రభుత్వ పెద్దల నుండి వచ్చే వత్తిడి ఉన్నా ఎట్టకేలకు శాఖ పరమైన చర్యలతో ఉద్యోగ బాధ్యతల నుండి సస్పెండ్ చేశారు. ఈ సంఘటనలో ఫిర్యాదు దారుడు తనకు ఉన్న సమాచారంతో క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పట్టువదలని విక్రమార్కుడి తరహాలో అడుగడుగునా వెంట పడడంతో అనేక పరిమాణాలు చోటు చేసుకున్నాయి. విచారణ అధికారి చర్యల పట్ల పోలీస్ ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ , రాష్ట్ర హెూం మంత్రి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లకు పలు విన్నపాలు చేయడం తో పోలీస్ అధికారులు వత్తిడి తట్టుకోలేక జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విద్యా శాఖ త్రిసభ్య కమిటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యాయామ ఉపాధ్యాయుడి చర్యలతో బాధితుల నుండి సింగరాయకొండ పోలీస్ లు ఒంగోలు నుండి మహిళా పోలీసు అధికారిని పిలిపించి ఆయా పాఠశాలల్లో విద్యార్థినుల వాంగ్మూలాన్ని నమోదు చేశారు. దానితో సంతృప్తి చెందని ఫిర్యాదు దారుడు ఉన్నత స్థాయి పోలీస్ అధికారి చేత విచారణ జరిపించాలని కోరడంతో సింగరాయకొండ పోలీస్ ల పై వత్తిడి పెరిగింది. దానితో వత్తిడి తట్టుకోలేని స్థానిక విచారణ అధికారి పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాలతో బాధిత విద్యార్థినులు, వారి తల్లి దండ్రులను ఒంగోలు పోక్సో కోర్టు లో జడ్జి ఎదుట హాజరు పరిచి వారి వాంగ్మూలాన్ని నమోదు చేయించారు. కోర్టు న్యాయమూర్తి నమోదు చేసిన బాధితుల వాంగ్మూలంతో ఎట్టకేలకు శుక్రవారం సింగరాయకొండ పోలీస్ అధికారులు క్రైమ్ నంబర్ 174/2025 లో ముద్దాయి హజరత్తయ్యని అదుపులోకి తీస్తున్నారు. ఇదే త్రిసభ్య కమిటీ విచారణ సమయంలో మరో ఇద్దరు ఉపాధ్యాయులపై విద్యార్థినులు తమపై అసభ్యంగా వ్యవహరించారని చెప్పినట్లు కమిటీ ఉన్నతాధికారులకు ఇచ్చిన నివేదికలో నమోదు చేసి సమర్పించినట్లు ఫిర్యాదుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకు పోయి చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయమూర్తి వద్ద విద్యార్థినుల వాంగ్మూలాన్ని నమోదు చేసిన తర్వాత హాజరయ్య తో పాటు పాకల ప్లస్ టు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చిరుమామిళ్ళ మాధవరావు పేరు కూడా పోక్సో కేసు లో ముద్దాయిగా నమోదైంది. దానితో మాధ వరావుని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. శుక్రవారం పోలీస్ అదుపులోకి తీసుకున్న హజరత్తయ్యతో పాటు మాధవరావుని కూడా అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

నేడు బాపట్లకు గవర్నర్ రాక

విశాలాంధ్ర - బాపట్ల : ఒక రోజు పర్యటన నిమిత్తం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదివారం బాపట్లకు రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్‌లో ఆదివారం జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశము జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ ఆదివారం ఉదయం 10 గంటలకు రాజ్ భవన్ నుండి బయలుదేరి ఉదయం 11.45 గంటలకు గోల్డెన్ సాండ్ సూర్యలంక బీచ్ చేరుకొని విశ్రాంతి తీసుకుంటారన్నారు.అనంతరం రాత్రి 7.55 గంటలకు భ్రామర అజంతా సూర్యలంక బీచ్ నుండి బయలుదేరి రాత్రి 10 రాజ్ భవన్ చేరుకుంటారని తెలిపారు.రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి జాయింట్ కలెక్టర్ భావన ఇంచార్జిగా ఉంటారని,గవర్నర్ ఏ.డీఎస్‌లకు అవసరమైన రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆర్ డి ఓ, తహశీల్దార్‌లకు సూచించారు.సెక్యూరిటి ,బందోబస్తు ఏర్పాట్లు పోలీసు శాఖ చూడాలని డిఎస్పిని ఆదేశించారు.గవర్నర్ పర్యటనకు కాన్వాయి అవసరమైన వాహనాలు ఏర్పాటు చేయాలని డి.టి.సిని ఆదేశించారు.అంబులెన్స్,డాక్టర్లను అందుబాటులో ఉండేలా చూడాలని డి.యం అండ్ హెచ్ ఓ,డిసిహెచ్ఎస్‌ను ఆదేశించారు. మున్సిపాలిటీ,సూర్యలంక బీచ్ పరిధిలో శానిటేషన్ చేయాలని మున్సిపల్ కమిషనర్,డిపిఓను ఆదేశించారు.విద్యుత్ సరఫరా నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.గవర్నర్‌కి ఇంగ్లీష్,హిందీ న్యూస్ పేపర్స్‌ను అందజేయాలని,ఐ అండ్‌పి ఆర్,ఏడిని ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావన,డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్,డి పి ఓ.ప్రభాకర్ రావ్,డి యం అండ్ హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ,మున్సిపల్ కమిషనర్ రాఘనాథ్ రెడ్డి,డిటిసి,జిల్లా అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర - గిద్దలూరు : వ్యక్తిగత శుభ్రతతో పాటు మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు గిద్దలూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో గిద్దలూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మొదటగా పారిశుద్ధ కార్మికులను కలుసుకొని వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. గిద్దలూరు పరిధిలో తెల్లవారుజామునే లేచి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల శ్రమ ఎంతో ఉందని వారిని అభినందించారు.. అనంతరం పొట్టి శ్రీ రాములు విగ్రహానికి పూలమాల వేసి, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది మరియు నాయకులతో కలిసి స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిద్దలూరు పట్టణంలో 15 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. అదే విధంగా గిద్దలూరు పట్టణ ప్రజల సౌకర్యార్థం రెండు కోట్ల రూపాయలతో వాకింగ్ ట్రాక్ తో కూడిన పార్క్, మరియు చిల్డ్రన్స్ పార్క్ ను అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నగరాల అభివృద్ధి గ్రామాలను అభివృద్ధి చేయటం తమ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు శానేశావళి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, టిడిపి నాయకులు దప్పిలి కాశిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి, మరియు పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, లోక్కు రమేష్, బి. చంద్రశేఖర్, నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

విశాలాంధ్ర-ఒంగోలు: ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో తమ పాత్రను పోషిస్తూ ప్రకాశం జిల్లా పోలీసులు 'స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం (ప్రతి నెల మూడవ శనివారం) ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలసి జిల్లా పోలీసు కార్యాలయం సహా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టారు.పోలీస్ కార్యాలయ ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేసి, చెత్తను తొలగించారు. గుణపం, పారలు ఉపయోగించి పిచ్చి మొక్కలను తొలగించారు. ఇలా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను పోషించారు. మురుగునీటి పారుదల కాలువలను శుభ్రం చేసి, పరిసరాలను పరిశుభ్రం చేయడానికి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేశారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ను కూడా చేశారు. అన్ని పోలీస్ స్టేషన్ లలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలసి శుభ్రం చేయడంతో పాటు ఆవరణం మరియు చుట్టూ ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. గుణపం, పారలు చేతబట్టి పిచ్చి మొక్కలు తొలగించారు. చెట్లకు పాదులు తీసి నీరు పోశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఆత్మ ఆధ్వర్యంలో 'కిసాన్ గోష్టి'

విశాలాంధ్ర-దర్శి : మండలం సమంత పూడి గ్రామం లో ఆత్మ ఆధ్వర్యంలో శనగ పంట వేసే రైతులకు శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయా ధికారి, దర్శి మరియు కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి చే నిర్వహించడం జరిగింది. గ్రామం లో రబీ సీజన్లో సాగు చేసే శనగ, మొక్కజొన్న, వరి పంట లలో యాజమాన్య పద్ధతుల గురించి కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అనుమతులకు భిన్నంగా

భవనాలకు క్రమబద్ధీకరణ

విశాలాంధ్ర- చీమకుర్తి: రాష్ట్రంలో అనుమతులకు భిన్నంగా అనధికారింగా నిర్మించిన భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం పురపాలక పట్టణాభివృద్ధి శాఖ వారు జీవో ఎంఎస్ నెంబర్ ద్వారా క్రమబద్ధీకరణ చేయుటకు నిర్ణయించింది. ఏం కుట్టి పురపాలక సంఘం లోని భవనాలు యజమానులు మరియు ప్రజలకు తెలియజేయడమేమనగా 01-01- 1985 నుండి 3-8-2025 వరకు నిర్మించిన భవనాలు అనధికారికంగా నిర్మించిన సెట్ బ్యాక్ డివియేషన్,యూజెస్ డివియేషన్, అదనపు అంతస్తులు మొదలైన నిర్మించిన బిపిఎస్ ఉత్తర్వులు జారీచేసిన 125 రోజుల్లోగా అనగా 11- 3 -2026 వరకు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకుని ప్రభుత్వం వారు విధించిన పన్ను కట్టుకొని రెగ్యులరైజ్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది అలా చేయనటువంటి భవనాలను ఇళ్లను కూల్చడం గాని లేదా పోలీస్ కేసు పెట్టడం గాని,కోర్టు వ్యవహారాలు వంటి చేయటం, జరుగుతుందని తెలియజేయడమైందని మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ మృతి

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న పి.సద్గుణరావు (60) అనారోగ్య సమస్యతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. అనారోగ్య సమస్యతో గత వారం రోజుల నుండి విజయవాడలో చికిత్స పొందుతున్నారు. కాగా శనివారం తెల్లవారుజామున ప్రిన్సిపల్ మృతి చెందారు. మృతదేహాన్ని ఒంగోలులోని తమ స్వగృహానికి తీసుకొని వచ్చారు. సద్గుణరావు ఈ ఏడాది మే మాసంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. నేడు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంధాలయంలో శనివారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి డి పి టంగుటూరు మండల అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచి బెల్లం జయంతి బాబు మరియు కామని విజయకుమార్, ఆయుర్వేద వైద్యశాల వైద్యులు డాక్టర్ షరీఫ్ పాల్గొన్నారు. ముందుగా చదలవాడ చంద్ర శేఖర్ రిబ్బన్ కత్తిరించి 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. అనంతరం బెల్లం జయంతి బాబు మాజీ సర్పంచ్ చేత చాచా నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించటం జరిగింది. గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు అలాగే శాతవాహన, భాష్యం, శ్రీచైతన్య, గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు చిత్రలేఖనం పోటీలలో నిర్వహించటం జరిగింది.

అనాథలకు రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులో వివిధ రకాల వస్తువులు విక్రయిస్తూ శనివారం ఆర్టీసీ బస్టాండ్ లో తలదాచుకున్న పదిమంది బాటసారులకు యర్రగ్గె సుబ్బా రెడ్డి, సుబ్బమ్మ సేవా సంఘం నిర్వాహకులు యర్రగ్గె అనంతారెడ్డి, లక్ష్మమ్మ దంపతుల కుమారుడు,యర్రగ్గె వెంకట రామిరెడ్డి, అరుణ దంపతుల కుమారుడు సుబ్బారామిరెడ్డి జన్మదినం సందర్భంగా రగ్గులు పంపిణీ చేశారు.

వీఆర్వో బ్రహ్మతేజకు సన్మానం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఇటీవల మొంతా తుఫాను సమయంలో బొగ్గు కార్మికులకు అండగా నిలిచి ఆశ్రయం కల్పించి వారిని క్షేమంగా సురక్ష ప్రాంతానికి తరలించినందుకు గాను నాయుడుపాలెం, ముండ్లమూరు, పోలవరం, గ్రామ వీఆర్వో చల్లా బ్రహ్మ తేజరాజును ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్ పి రాజాబాబు దుశ్శాలువతో సన్మానించి అవార్డును అందజేశారు. అనంతరం పనితీరును మెచ్చు కొని ఈ ఉత్సాహంతో ముందుకు సాగాలని అభినందించారు. అభినందించిన వారిలో ఎస్ పి వి హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఉన్నారు.

పుస్తకం జీవితానికి సాదృశ్యం

విశాలాంధ్ర - గిద్దలూరు : పుస్తకానికి జీవితానికి సాదృశ్యం అని సిడిపిఓ మహిత అన్నారు. గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా జరిగిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. . విద్యార్థులకు క్యారమ్స్ చెస్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గ్రంథాల నిర్వహణ ప్రసన్నకుమార్ తెలిపారు. గ్రంథ పాలకురాలు ఎన్.ప్రసన్న కుమారి మహిళా శిశుసం క్షేమ శాఖ సీనియర్ సహా యకులు జాకీర్ హుస్సేన్ జూనియర్ సహా యకులు విజయశ్రీ గ్రంథాలయ అభివృద్ధికమిటీ అధ్యక్షులు బి. రామిరెడ్డి ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కార్యదర్శి ఎస్డి ఫరూఖ్ విశ్రాంత ఉద్యోగులు డి. నారాయణరెడ్డిపి .వెంకట్రా మిరెడ్డి విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లాను వెంటనే ప్రకటించాలి

మార్కాపురం జిల్లా సాధన సమితి నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : నూతన మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జిల్లా నేటికి ఏర్పడకపోవడంతో నూతన జిల్లాగా వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సాధన సమితి నాయకులు డీకేఎం రఫీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా సాధన సమితి నాయకులతో కలిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం పర్యటనలో,ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్'లు యువగళం యాత్రలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జిల్లా ప్రకటిస్తామని చేసిన వాగ్దానాలను అమలుపరిస్తూ వెంటనే జిల్లాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని నాయకుల స్వార్ధానికి వెనుకబడిన పశ్చిమ ప్రకాశం మార్కాపురం జిల్లాగా కాలేకపోయిందని ధ్వజమెత్తారు. 65 రోజుల మార్కాపురం జిల్లా ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన కూటమి నాయకులు ముందుకు రావాలని కోరారు. కో కన్వీనర్ అందె నాసరయ్య మాట్లాడుతూ మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటుకు సానుకూలత ఉన్నప్పటికి మంత్రివర్గ ఉప సంఘం చేసిన నిర్ణయాలను ఈ నెలలో జరిగిన క్యాబినెట్‌లో ఆమోదింప చేయకపోవడంతో పాటు నాన్చుడు ధోరణి అవలంబిస్తూ జిల్లాలో ఇటీవల చంద్రబాబు కనిగిరి పర్యటనలో మార్కాపురం జిల్లా ఊసెత్తకపోవడం అనుమానాలు రేకెత్తుతున్నాయని అన్నారు. సాధన సమితి నాయకులు దగ్గుబాటి సోమయ్య, వి.సుదర్శన్, షేక్ రజాక్, షేక్ ఖాసిం'లు మాట్లాడుతూ వచ్చే క్యాబినెట్ సమావేశంలోనే జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించకపోతే ప్రజా ఉద్యమాన్ని నిర్మించి ఈ జిల్లాలోని ప్రజాప్రతినిధుల ఇళ్లను సైతం ముట్టడించటానికి వెనుకాడబోమని, వారిపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లాను ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయిస్తామని అన్నారు. ముందస్తుగా ఈనెల 24వ తేదిన సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమ్రాన్, గుమ్మా బాలనాగయ్య, పి.రూబేన్, గాలి వెంకటరామిరెడ్డి, షేక్ మహబూబ్ వలీ మరియు రాజకీయ పార్టీల నాయకులతో పాటు కార్మిక, కర్షక, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

రాష్ట్ర మహిళా సంఘ ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత

విశాలాంధ్ర - గిద్దలూరు : బీసిల సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని డెడికేటెడ్ కమిషన్ ద్వారా జరపాలని బిసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత డిమాండ్ చేశారు. శనివారం గిద్దలూరులో బీసీ మహిళ సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. సందర్భంగా జాడీ శ్వేత మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నందున,కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి, బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపి సామాజిక న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ మహిళా సంఘం నేతలు నాయకురాళ్లు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అన్నపురెడ్డి అచ్యుత్‌రెడ్డి మృతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామంలో ఐటీడీపీ అధ్యక్షులు అన్నపురెడ్డి అచ్యుత్ రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న వై. పాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శనివారం చిన్న దోర్నాల గ్రామంలోని నివాసం వద్ద భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. టీడీపీ కూటమి నాయకులు మండల కన్వీనర్ షేక్ మా బు, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, దేసు నాగేంద్రబాబు, ఈదర మల్లయ్య,, దొడ్డ శేషాద్రి, చంటి, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు నివాళులు అర్పించారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ఎంపీడీవో అజిత

విశాలాంధ్ర - తాళ్లూరు: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీఓ అజిత అన్నారు. మన్నేపల్లి పంచాయితీ పరిధిలోని దారం వారి పాలెంలో శనివారం స్వర్ణాంధ్ర , స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. పరిసరాలతో పాటు నివాసాలను , వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని చెప్పారు. విద్యార్థులకు శుభ్రత ప్రాముఖ్యత వివరిస్తూ చేతులు శుభ్రంగా కడుక్కోనే విధానంను వివరించారు. పచ్చదనం ప్రాముఖ్యత వివరిస్తూ మొక్కలు నాటారు.

స్వామిత్ర సర్వే ప్రాధాన్యత తెలుసుకోవాలి

స్వామిత్ర సర్వేలో తమ నివాసాల పూర్తి వివరాలు నమోదు అవుతాయని , సరిచూసుకుని పూర్తిగా ఆమోదం తెలిపాలని ఎంపీడీఓ చెప్పారు. మన్నేపల్లి, దారం వారి పాలెంలో స్వామిత్ర సర్వేలో నమోదు అయిన 504 పీపీ ఎంలను సభలో చదివి వినిపించారు. సర్పంచి వెంకటేశ్వర్ల రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ నాగమల్లేశ్వరి, పంచాయితీ డెవలప్‌మెంట్ అధికారి మెలకయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై నిఘా

విశాలాంధ్ర -తాళ్లూరు: ఎరువుల దుకాణాలను నిరంతర నిఘా ఉంటుందని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. తూర్పుగంగవరంలో గ్రోమోర్ దుకాణాన్ని శనివారం తనిఖీ నిర్వహించారు. జింక్, 14- 35-14 ,20-20-0-13 ఎరువులను పరీక్షల నిమిత్తం శాంపిల్స్‌ను రీజనల్ కోడింగ్ సెంటర్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

పండ్ల మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద కమ్యూనిటీ ప్లాంటేషన్ మొక్కల పెంపుదల కార్యక్రమంలో భాగంగా శనివారం, మండలంలోని గార్లదిన్నె పంచాయతీలో గల వెలిగొండలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో ఎంపీడీవో డి ఈశ్వరమ్మ, ఏపీవో బుల్లెన్న రావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జవాజి భాషాపతి నాయుడు, వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. తొలుత మర్రిపాలెంలో ఇంటింటికీ పండ్ల మొక్కలను అధికారులు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కే ఇబ్రహీం ఈవోఆర్డీ శ్రీదేవి, కార్యదర్శి ఎస్కే కాశీం ప్లాంటేషన్ సూపర్వైజర్ రజని టిఏ లు ఖాజావలి ,బలరాం ఈసీ నరసింహ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ పిచ్చయ్య , పేరెంట్స్ కమిటీ చైర్మన్ సిహెచ్ సాల్మన్ విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరాజుగట్టులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-పెద్దారవీడు:మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గంల్ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

దేవస్థాన దొంగల అరెస్టు

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరులో సంచలనం సృష్టించిన దేవస్థాన దొంగతనాన్ని పోలీసులు ఛేదించారు. శనివారం మార్కాపురం డిఎస్పీ నాగరాజు విలేకరుల సమావేశంలో దొంగతనం జరిగిన తీరును వివరించారు. శ్రీ వెంకటేశ్వర దేవస్థానం గిద్దలూరు పట్టణంలో ముఖ్యమైన దేవస్థానంగా విరజల్లుతుంది. నిత్యము ప్రజలు తిరుగుతుండే ప్రధాన రహదారి కావటం దొంగతనానికి అవకాశం లేదని సీసీ కెమెరాలు ఏర్పాటు ఉండటం వంటి రక్షణ కలిగిన ప్రధాన రహదారిలో దొంగతనం సంచలన సృష్టించింది. గత నెల 23వ తేదీన రాచర్ల రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించుకుని పూజారి వెళ్లిపోగా ఆరోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడికి వేసిన తాళాలను ఇనుపరాడ్లతో పొల్గొట్టి గుడిలో ఉన్న సీసీ కెమెరా వైర్లు కట్ చేసి గుడిలో దేవుడి కి అలంకరించి ఉన్న సుమారు పది కేజీల బరువు ఉన్న వెండి ఆభరణాలను దొంగతనం చేసి వెళ్లిపోయారు ఉదయాన్నే గుడి పూజారి సమాచారాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా గిద్దలూరు సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు ఈ క్రమంలో వద్దమాన శివారెడ్డి జట్టు బోయిన ప్రవీణ్ జట్టిపోయిన ప్రదీప్ అను ముద్దాయిలు దొంగతనం చేసినట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేసినట్టు డిఎస్పి నాగరాజు తెలిపారు ముద్దాయిలు గుంటూరు తాడేపల్లి ప్రత్తిపాడు చీరాల బాపట్ల రేపల్లి మేదరమెట్ల అద్దంకి ఇబ్రహీంపట్నం వట్టిచెరుకూరు నల్లపాడు బద్వేలు కందుకూరు సింగరాయకొండ ఒంగోలు పిడుగురాళ్ల టౌను జగురుమల్లి చీమకుర్తి సింగరాయకొండ త్రిపురాంతకం మార్కాపురం రాచర్ల తదితర ఏరియాలో దొంగతనాలు చేసినట్లు ఆయన తెలిపారు. వారిపై వీధి స్టేషన్లో గంజాయి బైకు దొంగతనాలు వైన్ షాపులు దొంగతనాలు తదితర కేసులు ఉన్నాయని ఆయన వివరించారు. కేసును త్వరితగతిన ఛేదించిన గిద్దలూరు సి ఐ కె సురేష్ ఒంగోలు సిఐ సుధాకర్ ట్రాఫిక్ సిఐ జగదీష్‌లను ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందించారు.

మొంథా తుఫాన్‌లో సేవలకు సత్కారం

విశాలాంధ్ర -తాళ్లూరు: మొంథా తుఫాన్‌లో సమర్థవంతంగా పనిచేసిన అధికారులకు జిల్లాలో శనివారం జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో తాళ్లూరు మండలంలో ఇరువురు అధికారులకు సత్కారం లభించింది. తహసీల్దార్ బి.వి.రమణారావు , శివరామపురం విఆర్‌ఓ చంద్రశేఖర్ రావులకు ఈ అవార్డులు అందుకున్నారు. అవార్డులను జిల్లా కలెక్టర్ రాజా బాబు , ఎస్పీ హర్షవర్ధన్ రాజు , జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణలు అవా ర్డులను అందించారు. ఉత్తమ సేవలు అందుకున్న తహసీల్దార్ , విఆర్‌ఓలకు పలువురు ప్రజాప్రతినిధులు, మిత్రులు , ప్రజలు అభినందనలు తెలిపారు.

గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు: గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ పర్యటన సందర్భంగా, ముంబయిలోని హోటల్ తాజ్ మహల్ ప్యాలెస్ లో కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో సమావేశంలో నిర్వహించారు. మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం, గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ (ఆర్థిక మంత్రిత్వ శాఖ), ముంబై స్మార్ట్ సిటీ సిఇఒ , బృహన్ ముంబై మునిసిపల్ కార్పొరేషన్, ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్,హుడ్‌కో, ఎన్‌బిసిసి, సిపిడబ్ల్యుడి,ఎన్‌హెచ్‌బి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ప్రతినిధులతో మరియు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

మండల ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి మండల ఎస్టీయూ నూతన కార్యవర్గ సమావేశం కొమ్మాలపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా కనిగిరి మండల శాఖ అధ్యక్షులు తుమ్మ వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలన రాష్ట్ర కార్యదర్శి చల్లా శ్రీనివాసులు విచ్చేశారు. ఈ సందర్భంగా చీమకుర్తి ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు కొమ్మాలపాడు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా అప్పనబోయిన శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్‌గా డి.నాగయ్య, సి. హెచ్. ఎల్లయ్య, జి.పున్నయ్య,ఎస్.కె.ఖాదర్ బాషా, ఏ. నందయ్య, పి.మల్లేశ్వరి,ఈ ఉమాదేవి మరియు ఆర్థిక కార్యదర్శిగా డి. రమణయ్య,మహిళా కన్వీనర్‌గా పి.కోటమ్మను ఏకగ్రీవంగా సభ్యుల ఆమోదంతో ఎన్నుకోవడం జరిగిందని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి నాగయ్య తెలిపారు.

18న దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ నిరసన

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం: దళిత గిరిజన మైనారిటీలపై దాడులను ఖండిస్తూ ఈనెల 18న మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం పోరాడాలని అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, వై వెంకట శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

వోల్ట్రాన్ భాగస్వామ్యంతో టాటా.ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలాజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హమీని అందించేలా రూపొందించ బడ్డాయన్నారు. టాటా.ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్ధ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్‌లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్ లు ఉన్నాయన్నారు. వోల్ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. విజయవాడ చెన్నై జాతీయ రహదారి (ఎన్ హెచ్16) లోవిజయవాడ, గుంటూరు, ఒంగోల్, నెల్లూరు మరియు చెన్నై మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు క్రింది టాటా. ఈవీ మెగా చార్జర్లలో తమ వాహనాలను చార్జ్ చేసుకొని విశ్రాంతి తీసుకోవచ్చు అన్నారు. టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, కాజా, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, ఒంగోలు, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, నెల్లూరు నందుఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాజధానుల మధ్య 450 కి.మీ. ప్రధాన రూట్‌లో టాటా.ఈవీమెగా చార్జర్లు సుమారు 100 కి.మీ. అంతరాల్లో ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫెటేరియాలు ఉన్నాయని చెప్పారు.

బీజేపీ విజయం పట్ల అప్పిశెట్టి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాచర్ల : బీహార్ శాసనసభ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించడంతో గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ దంపతులు శనివారం రాచర్ల మండలం జెపీ చెరువు గ్రామ సమీపంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అప్పిశెట్టి మాట్లాడుతూ రంగస్వామి ఆశీస్సులతో భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సంక్షేమ పాలనతో ఆ రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకి ఘన విజయం చేకూర్చారని అన్నారు. భగవంతుని దయ దేశ ప్రజల ఆశీస్సులు బిజెపి నాయకత్వానికి ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు. పూజల అనంతరం ఆలయ ఈవో నాగయ్యను వారు సన్మానించి సత్కరించారు.

ఎన్జీఓ ఒంగోలు తాలుకా యూనిట్‌లో ఎన్నికల సందడి

విశాలాంధ్ర-ఒంగోలు: ఏ.పి.యన్.జి.జి.ఓ. అసోసియేషన్ ఒంగోలు పట్టణ యూనిట్ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడమైనది. ఈ ఎన్నికలకు అధికారి గా కె శివ కుమార్, కోశాధికారి , ప్రకాశం జిల్లా వారిని మరియు సహాయ ఎన్నికల అధికారిగా బి. విజయ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి వారిని మరియు ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి ని జిల్లా అధ్య క్షులు కె.శరత్ బాబు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కె శివ కుమార్ ఒంగోలు తాలూకా యూనిట్‌కు మొత్తం 16 పోస్టులు ఎన్నుకొనుటకు కింద తెలుపబడిన ఎన్నికల ప్రక్రియను ప్రకటించడమైంది. నామినేషన్ల నమోదు కార్యక్రమం (ఎ.పి.యన్.జి.ఓ. హెూమ్, ఒంగోలు నందు) - ఈనెల 22వ తేదీన ఉదయం 09 నుండి మధ్యాహ్నం 01 గంట వరకు జరుగును. నామినేషన్ల పరిశీలన మరియు ఉప సంహరణ మరియు తుది అర్హత పొందిన అభ్య ర్థుల ప్రకటన ఈనెల 23వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు జరుగును. ఎన్నిక అని వార్యమైతే ఎన్నికలు జరుగు సమయం ఈనెల 29వ తేదీ ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ఎ.పి.యన్.జి.ఓ. హెూమ్, ఒంగోలు నందు జరుగును. అదేరోజు ఎన్నిక పూర్తి అయిన వెంటనే ఓట్ల లెక్కింపు జరుగును.

మైనారిటీల సంక్షేమం టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర-ఒంగోలు: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ముస్లింల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం, వారి రక్షణ కోసం అన్నివేళలా వారికి అండగా ఉంటూ వారి అభివృద్ధి కోసం పాటుపడుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇమామ్ మౌజన్ ల గౌరవ వేతనాలకు సంబంధించిన 90 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి మరో మారు రుజువు చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పఠాన్ హనీఫ్ పేర్కొన్నారు ఈ నిధులు విడుదల కావడానికి కృషి చేసిన రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎంపి షరీఫ్ కి, మౌలానా ముస్తాక్ అహ్మద్ కి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అజీజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వన సమారాధనల ద్వారా స్నేహ సంబంధాలు

– మంత్రి అనగాని సత్య ప్రసాద్

విశాలాంధ్ర – రేపల్లె : కార్తిక వన సమారాధనల ద్వారా స్నేహ సంబంధాలు మరింత పెంపొందుతాయని రాష్ట్ర రెవిన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలో గరువు రోడ్లో గల కిసాన్ నగర్‌లో మాగంటి వారితోటలో కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేపల్లె – వేమూరు నియోజకవర్గాల కమ్మవారి ఆత్మీయ కార్తీక సమారాధన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక వన సమారాధనతో పాటు కమ్మ సామాజిక వర్గంలో ప్రభుత్వ పదవులు పొందిన కార్పొరేషన్ చైర్మన్ సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు పాలకేంద్రం ప్రెసిడెంట్లు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు తదితర పదవుల్లో ఉన్న నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వేమూరు నియోజవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య,దేవినేని మల్లికార్జునరావు, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటరావు, కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

బయోగ్యాస్ కంపెనీకి భూములు ఇచ్చేది లేదు

విశాలాంధ్ర-పామూరు: బయోగ్యాస్ కంపెనీకి భూములు ఇస్తే సహించేది లేదని మండలంలోని నుచ్చుపొద, తిరగలదిన్నె చిలకపాడు, గ్రామస్తులు శనివారం జరిగిన గ్రామ సభలో అధికారులకు తేల్చి చెప్పారు. నుచ్చుపోద గ్రామంలో సర్వే నెంబర్ 6/1 లో 68 .13, 157/1 లో 64.76, 165 లో 24.44, భూమిని తిరగలదిన్నె, గ్రామంలో సర్వే నెంబర్ 119/2 లో 26.10 పశువుల బీడు ,152 లో 25.55, సెంట్లు, 119లో 143.80 సెంట్లు, భూమిని ప్రభుత్వం అవసరాల నిమిత్తం తీసుకునేందుకు తీర్మానం చేయాలని సమావేశంలో అధికారులు తెలపగా గ్రామస్తులు సభను అడ్డుకొని తిరగలదిన్నె, నుచ్చుపొద, చిలకపాడు, గ్రామాల్లో సుమారు 500 కుటుంబాలు ఉన్నాయని ఈ కుటుంబాలు పశువులు మేపుకునేందుకు అవసరం అన్నారు. ఆ భూమి లేకపోతే పశువులు మేపుకునేందుకు అవకాశం లేదని తెలిపారు. ఉన్న భూమి కంపెనీలకు ఇస్తే మేము ఎక్కడ తిరగాలి,మా పశువులు ఎక్కడ తిరగాలని అధికారులను నిలదీశారు. ఈ భూములు మా జీవన ఆధారానికి అవసరము అయినందున, భూమిని ఇచ్చేది లేదని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కే రామకృష్ణ, పి హరికృష్ణ ,కాజా రహమతుల్లా ,బి మురళీకృష్ణ, ఎస్పి రావు ,హజరత్, చిన్న మాల కొండయ్య ,డి ప్రసాద్ ,బి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

– రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

విశాలాంధ్ర – రేపల్లె : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శాఖా రేపల్లె గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రేపల్లె తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు పాల్గొన్నారు. గ్రంథాలయ పరిస్థితిని పర్యవేక్షించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గ్రంధాలయ అభివృద్ధిని ఎలా మెరుగుపరచలో కమిటీ మెంబర్లకు తెలియపరిచారు. అదేవిధంగా గ్రంధాలయంలో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మార్వో,మున్సిపల్ కమిషనర్ ఇద్దరు కలిసి గ్రంథాలయ డెవలప్మెంట్ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు కమిటీతో చర్చించి తగు గా చర్యలు తీసుకోవాల్సినదిగా సూచించారు. మున్సిపల్ కమిషనర్ గ్రంథాలయ అభివృద్ధి కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. రూ.30 లక్షలు ప్రస్తుతం ఆ గ్రంథాలయం మున్సిపల్ బిల్డింగ్‌లో నిర్వహించడం వలన ఆ బిల్డింగ్‌ని మరమ్మతుల కోసం ఉపయోగించుటకు చర్యలు తీసుకొంటున్నారని తెలియపరిచారు. తదుపరి గ్రంథాలయ సిబ్బందితో మాట్లాడుతూ గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కే.స్వాతి కుమార్,సిబ్బంది వి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్ ఫ్యాక్టరీలో నూతన మిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-చీమకుర్తి : స్థానిక ఎమ్మెస్సార్ ఫ్యాక్టరీలో నూతన మిషన్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు మెరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం, చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్ తదితరులు శనివారం పాల్గొని ఎమ్మెస్సార్ ఫ్యాక్టరీ మిషన్ ప్రారంభించారు. ఫ్యాక్టరీ ఓనర్ మన్నం రాంబాబు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, మన్నం శ్రీధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన జిల్లాగా బాపట్ల : కలెక్టర్

విశాలాంధ్ర – రేపల్లె : పరిశుభ్రమైన జిల్లాగా బాపట్ల జిల్లాను తీర్చిదిద్దేందుకు అందరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను నగరం మండలంలోని వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. జిల్లా కలెక్టర్ కళాశాలలో ఎన్.సి.సి విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరిం చారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కళాశాల నుండి నగరం ప్రధాన రహదారి కూడలి నుండి కళాశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రతినెల ఒక్కొక్క అంశాన్ని ప్రాతిపదికగా చేపడుతు ఒడగా ఈ నెల వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత అనే అంశంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రపంచాన్ని మార్చే ముందు మిమ్మల్ని మీరు ముందు మార్చుకోండి,మీలో మార్పు వస్తే దేశంలో మార్పు రావచ్చని మహాత్మా గాంధీ తెలిపిన దృక్పథంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అంశాన్ని తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు,విద్యార్థులచే ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, జిల్లా అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన తప్పనిసరి

– చీరాల డీఎల్పీఓ పద్మావతి సూచన

విశాలాంధ్ర – సంతమాగులూరు : విద్యార్థి దశ నుంచే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని చీరాల డీఎల్పీఓ ఎస్.పద్మావతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మూడో శనివారం సందర్భంగా ఏల్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి పూర్ణచందు అధ్యక్షతన నిర్వహించారు. డీఎల్పీఓతో పాటు డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణ ప్రసాద్,మండల టీడీపీ నాయకులు దుద్దెల చిన్న గాలయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా డీఎల్పీఓ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఇంటి పరిసరాలు,స్కూలు ఆవరణలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కె.మాధవి పుష్పమి,టీడీపీ నేతలు నారదాసు హరిబాబు,డక్కా హనుమంతరావు,టీచర్లు పేరయ్య,వీఆర్వో జ్యోతిబాబు,సచివాలయం ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే మనందరి లక్ష్యం

విశాలాంధ్ర-పీసీపల్లి : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే మన అందరి లక్ష్యమని ఎంపీడీవో జీవి కృష్ణారావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎల్ ఎస్ డి జి లో భాగంగా పరిశుభ్రమైన పచ్చని గ్రామాలపై వివోఏలు ఎస్ హెచ్ జి లీడర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ఇళ్ల చుట్టూ నీళ్లు నిలువ ఉండకుండా రోడ్లపై పేడ దెబ్బలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సత్యానందం అధికారులు పాల్గొన్నారు.

ఉర్దూ టీచర్ రెహనాకు అభినందనలు వెల్లువ

– రాష్ట్ర స్థాయి అవార్డు రావడంపై హర్షాతిరేకాలు

విశాలాంధ్ర – సంతమాగులూరు : ఏల్చూరు ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలోని ఉర్దూ ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న షేక్ రెహనా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉర్దూ టీచర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 11న రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ అబ్దుల్లా చేతులు మీదుగా ఆమె జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. రెహనా 1998లో డీఎస్సీలో ఎంపికై,అద్దంకి మండలం మణికేశ్వరంలో ఉపాధ్యాయినిగా ప్రస్థానం మొదలెట్టారు. ప్రభుత్వ బదిలీల్లో భాగంగా సంతమాగులూరు మండలం ఏల్చూరు,అక్కడి నుంచి పర్చూరు మండలం నూతలపాడులో ప్రధానోపాధ్యాయినిగానూ పని చేశారు. తదనంతరం మళ్లీ సంతమాగులూరు మండలంలోని కొప్పరం స్కూల్లో టీచర్‌గా సుదీర్ఘ కాలం పాటు కొనసాగారు. ఆ సమయంలోనే ఆమె సేవలను గుర్తించి 2019లో టీచర్స్ డే సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అప్పటి కలెక్టర్ పోలా భాస్కర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం ఈ మండలంలోని ఏల్చూరు ఉర్దూ పాఠశాలకు మరోసారి బదిలీపై వచ్చారు. ఉర్దూ భాష పట్ల పిల్లలకు ఉత్తమ బోధనలతో పాటు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ వారికి ఉర్దూపై మక్కువ కలిగేలా చేయడంలో రెహనా కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆమెకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమే రాష్ట్ర స్థాయి అవార్డు లభించిందని సహచర ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఏల్చూరుతో ప్రత్యేక అనుబంధం ఉండటంతో ఉర్దూ టీచర్ రెహనాకు గ్రామ ప్రజలు,విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-చెరుకుపల్లి : రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ ఫరూఖ్ అన్నారు. శనివారం మండలంలోని రాంబట్లపాలెం, ఆరుంబాక, బలుసులపాలెం, కనగాల, రాజోలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఖరీఫ్ 2025 సంబంధించి పంట నమోదు జాబితాను రైతు సేవా కేంద్రాల వద్ద అంటించడం జరిగిందని ఆ జాబితాలో రైతులందరూ వారి యొక్క వివరాలను సరిచూసుకొని అనగా రైతు పేరు,తండ్రి పేరు,విత్తిన రకం,విస్తీర్ణం సరిగా ఉన్నాయో లేదో చూసుకొని ఏమైనా తప్పులు ఉన్న ఎడల సోమవారం లోపు గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి అభ్యంతరాలు తెలియజేసి సరిచేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బిడి రామకృష్ణ,కె.ప్రియాంక,గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ నాయకులు,ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాన్ని అందుకున్న జితేంద్ర

విశాలాంధ్ర – బేస్తవారిపేట : మొంథా తుఫాన్ సమయంలో మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలను అప్రమత్తం చేసి, సహాయక చర్యలలో చురుగ్గా పాల్గొన్నందుకు గాను బేస్తవారిపేట తహశీల్దార్ ఎ. జితేంద్ర కుమార్ శనివారం జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆయనతో పాటు వీఆర్వో సీహెచ్ చెన్నమ్మ, నేకునాంబాదు వీఆర్ఏ షేక్ మౌలాలిలు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల ప్రజలు, సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు.

Dr. SAMUEL GEORGE INSTITUTE OF PHYSICAL EDUCATION

(Recognised by National Council for Teacher Education, New Delhi & Affiliated to Andhra Kesari University, Ongole)
Website: www.drsgipe.org email: drsgipe@gmail.com
MARKAPUR - 523 316. Prakasam Dist. Andhra Pradesh, Mobile: 9392798157

SPOT ADMISSIONS NOTIFICATION FOR APPECET-2025

APPECET-2025 qualified candidates who have secured 40% and above for OC and 35% and above for **BC/SC/ST**, and candidates who have passed the qualifying examination with 40% and above for OC and 35% and above for **BC/SC/ST** and have not taken admission in any college so far, are informed to attend Spot Admissions in this college on **16-11-2025**
Admissions are made as per APSCHE guidelines.

APPECET-2025 CAT-B (MANAGEMENT QUOTA SEATS) NOTIFICATION

APPECET-2025 qualified candidates who have secured 40% and above (OC) and 35% and above **(BC/SC/ST)**, and candidates who have passed the qualifying examination with 40% and above (OC) and 35% and above **(BC/SC/ST)** are eligible to apply for **CAT-B** (Management Quota) seats.
Admissions are made as per APSCHE guidelines.

PRINCIPAL

ఆరోపణలు చేస్తే సహించం

- ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : తమపై చేస్తున్న "అసత్య ప్రచారాలు,ఆధారంలేని ఆరోపణలు" చేస్తే సహించబోమని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆరోపణల నేపథ్యాన్ని విశ్లేషణాత్మకంగా వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ ఎటువంటి సాక్ష్యాలు,ఆధారాలు లేకుండా వ్యక్తిగతంగా, రాజకీయంగా మాపై బురదచల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని,ఈ ఆరోపణలు వాస్తవంతో సంబంధం లేకుండా, పూర్తిగా ప్రజలను

తప్పుదోవ పట్టించడానికి చేస్తున్నవే అని అన్నారు. అలాంటి వారిని ఇకపై ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల తర్వాత ప్రతిపక్షం తమపై అసత్య వార్తలు ప్రచారం చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తుందని,ఆ ప్రయత్నంలో భాగంగానే తాజా ఆరోపణలు వెలువడ్డాయని పేర్కొన్నారు. చీరాల నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు,తుఫాన్ నష్టం సర్వేలు,పునరావాస కేంద్రాల నిర్వహణ తదితర కార్యక్రమాలు శరవేగంగా జరిపామని, గిట్టని కొంత మంది రాజకీయ లబ్ధి కోసమై అసత్య ఆరోపణలు చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సేవా కార్యక్రమాల వేగం కొందరికి నచ్చడం లేదని,అందుకే మన పని దెబ్బతినేలా ఆరోపణలు విసురుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఆధారాలు ఉంటే ప్రజల ముందే బయట పెట్టాలన్నారు.ఏవైనా ఆరోపణలు నిజమని భావిస్తే సంబంధిత వ్యక్తులు చట్టపరంగా ముందుకు రావాలని, మీడియా దృష్టిని కేవలం దారి మళ్ళించడమే లక్ష్యంగా చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

గ్రామాల సుస్థిర అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన శుభ్రత-పచ్చదనం గ్రామ అభియానం(సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు-థీమ్ 5) మండలస్థాయి శిక్షణ కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.రాబోయే 2025-26 సంవత్సరానికి సంబంధించిన గ్రామీణ ప్రాంత అభివృద్ధి వార్షిక కార్యాచరణ ప్రణాళిక శిక్షణలో ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం సుస్థిర పద్ధతులను అవలంబించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా వివరించారు.పేదరిక నిర్మూలన, ఆరోగ్యం,శిశు సంక్షేమం,నీటి సంరక్షణ-నిర్వహణ,పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక న్యాయం,సుస్థిర పాలన,లింగ సమానత్వం వంటి తొమ్మిది ప్రధాన అంశాలను లోతుగా అధ్యయనం చేసి గ్రామ స్థాయిలో అమలు చేయాలని సూచించారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి ముందుగా అధికారులు-సిబ్బంది సానుకూల దృక్పథం పెంపొందించుకోవాలని, గ్రామ ప్రజలను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబానికి అండగా టీడీపీ

విశాలాంధ్ర - చీరాల : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ తీసుకుంటున్న చర్యలకు ఉదాహరణగా, చీరాల మున్సిపాలిటీ 17వ వార్డు నివాసి,ఐటీవల రోడ్ ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త నరసింహారావు లంకోతుల కుటుంబాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పరామర్శించారు.ఈ సందర్భంగా కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి పార్టీ జాతీయ కార్యదర్శి,మంత్రి నారా లోకేష్ చేపట్టిన కార్యక్రమం మేరకు మృతుడి సతీమణి నాగేశ్వరమ్మకు రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే స్వయంగా అందించారు.కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అని, ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని మాల కొండయ్య భరోసా ఇచ్చారు.ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం టీడీపీ మాత్రమే అవలంబిస్తున్న ప్రత్యేక పద్ధతి అని ఆయన పేర్కొన్నారు.

బిర్సా ముండా 150వ జయంతి

విశాలాంధ్ర - వేటపాలెం : జన్ జాతీయ గౌరవ దివాస్ సందర్భంగా గిరిజన స్వేచ్ఛా సమర యోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు వేటపాలెం గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం బిర్సా ముండా నడిపిన తిరుగుబాట్లు,ఆయన చేసిన త్యాగాలు మరువలేనివన్నారు.బిర్సా ముండా కేవలం గిరిజన నాయకుడే కాకుండా భారత స్వాతంత్ర్య పోరాటానికి తొలి దిక్సూచి చూపిన వీరుడని, ఆయన తిరుగుబాటు ప్రభావంతోనే గిరిజన ప్రాంతాల్లో స్వాభిమాన భావం ఉత్పిపడిందని పేర్కొన్నారు. ఈ తరం యువత ఆయన త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా గిరిజన శాఖ అధికారి ప్రకాష్,బాపట్ల జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొమరగిరి వెంకట ప్రసాద్,వేటపాలెం యం.ఆర్.ఓ గీత,యం.ఈ.ఓ పురుషోత్తం, గిరిజన నాయకులు,గిరిజన పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభం



విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సిపిఏపి (పీ4) యూనిట్ కార్యాలయాన్ని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో యూనిట్ ప్రారంభించడం సంతోషకరమైన విషయం అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఒకే చోట అన్ని సేవలు లభ్య మవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ,తహశీల్దార్ కె.గోపీ కృష్ణ, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు,వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, అధికారులు,సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు.

బైకును ఢీకొన్న కారు..ఒకరు మృతి...

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఓ పెట్రోలు బంకులో ఇంధనం పోయించుకొని వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడిని వెనుక నుంచి కారు వేగంగా ఢీకొనడంతో బైకుపై ఉన్న వ్యక్తి మృతి చెందాడు.ఈ సంఘటన సంతమాగులూరు మండలం ఏల్చూరు, కొమ్మాలపాడు గ్రామాల మధ్య నామ్ హైవే రహదారిపై శనివారం ఉదయం జరిగింది.అందిన సమాచారం ప్రకారం అదే మండలంలోని వెల్లలచెరువుకు చెందిన యామర్తి యాకోబు(52) తన బైకుపై కొమ్మాలపాడు వైపు వెళ్తున్నారు.మార్గమధ్యంలో ఏల్చూరు శివారులో ఉన్న జియో పెట్రోలు బంకు వద్ద వాహనంలో ఇంధనం కొట్టించి,తిరిగి ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న క్రమంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు యాకోబు బైకును వేగంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో అతనికి బలమైన గాయాలయ్యాయి.అటుగా ప్రయాణిస్తున్న పలువురు ఏల్చూరు టోల్ ప్లాజా అంబులెన్స్ కు సమాచారం అందజేశారు. వారు ఘటనాస్థలికి వెళ్లి, క్షతగాత్రుడిని నరసరావుపేటలోని ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ యాకోబు మృతి చెందారని వారు తెలిపారు.

కుందేరు పూడికతీత-డ్రైనేజీ సంస్కరణలపై సమావేశం

విశాలాంధ్ర - చీరాల : పట్టణ భవి ష్యత్తు అభివృద్ధి పూర్తిగా కుందేరు ప్రవాహంపై ఆధారపడి ఉందని ప్రజా వేదిక వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం స్పష్టం చేశారు.చీరాల ఎన్జీవో భవన్‌లో కుందేరు డ్రెయిన్ అభివృద్ధి పోరాట కమిటీ అధ్యక్షుడు ఎన్.బాబు రావు అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పట్టణ డ్రైనేజ్ సంక్షోభంపై నిపుణులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు దీనిపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. వేగంగా విస్తరిస్తున్న చీరాల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ పాతబడి ఉండటం,కుందేరు ప్రవాహం స్తబ్దత చెందడం వల్ల ప్రతిసారి చిన్నపాటి వర్షానికే ప్రధాన రహదారులు మునుగుతున్నాయని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణం సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని,మురుగునీరు నిల్వ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కుందేరు పూర్తి స్థాయి పూడికతీత చేపట్టి,ప్రవాహాన్ని పునరుద్ధరించడమే కాకుండా,భవిష్యత్తు పట్టణాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆధునిక పట్టణ ప్రణాళిక రూపొందించాలని వక్తలు ఏకం అభిప్రాయపడ్డారు.ఇది జరిగితేనే చీరాల భవిష్యత్తు తరాలు మురుగునీటి ఇబ్బందుల నుంచి విముక్తి పొందగలవన్నారు.ఈ సమావేశంలో గోసాల ఆశీర్వాదం,ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్,సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎన్.బాబురావు, మాజీ సర్పంచ్ చుండూరు వాసు,జనసేన నాయకుడు గూడూరు శివరామ ప్రసాద్,సామాజిక కార్యకర్తలు దాసరి ఇమ్మానుయేలు, బ్రహ్మయ్య, చిరంజీవి, రామేశ్వరం కుమార్, బాసి పైడియ్య,జయరాజు,షేక్ జిలానీ,షేక్ మొహిద్దీన్,దోగుపర్తి కృష్ణ, పత్తిపాటి యేసుదాసు, దేవరపల్లి కోటేశ్వరరావు,ప్రసాద్, పోతురాజు, ముసలయ్య, దేవరపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి పనులపై సమీక్ష

విశాలాంధ్ర - వేటపాలెం : దేశాయిపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఏఎస్ఏ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ,మండల అభివృద్ధి అధికారి రాజేష్‌బాబు,మండల డిప్యూటీ అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు పాల్గొని గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు.వేటపాలెం మండలం ప్రజా నాయకులు,సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అధికారులు గ్రామస్థాయిలో ప్రజలకు చేరువగా సేవలు అందించేందుకు చేపడుతున్న చర్యలను వివరించి, భవిష్యత్ ప్రణాళికలపై సూచనలు అందించారు.

గ్రంథాలయాలు జ్ఞాన వికాసా కేంద్రాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రంథాలయాలు జ్ఞాన వికాసా కేంద్రాలు అని నిజాంపట్నం శాఖా గ్రంథాలయ అధికారి ఎన్.విజయలక్ష్మి అన్నారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నిజాంపట్నం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తకాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని చెప్పారు.విద్యార్థులు ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.పుస్తకాలను చదవడం ద్వారా విషయ పరిజ్ఞానం,సమాజం పట్ల సమగ్ర అవగాహనను పెంపొందించుకోవచ్చునని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు

విశాలాంధ్ర - వేమూరు : గ్రంథాలయాలను సద్వినియోగపరుచుకుని విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వేమూరు శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలను ఆయన తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అనేక రకమైన పుస్తకాలు గ్రంథాలలో లభిస్తున్నాయన్నారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఆయనతోపాటు గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు,ఏపిఎం శోభన్,పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి నవరాణి తదితరులు పాల్గొన్నారు.

BAPATLA ENGINEERING COLLEGE
BAPATLA-522102, BAPATLA DISTRICT, A.P. PH: 9440730035

NOTIFICATION FOR SPOT and CATEGORY 'B' ADMISSIONS IN M.Tech COURSES FOR THE ACADEMIC YEAR 2025-2026

Post graduation **M.Tech courses Spot Admissions** will be held on **18.11.2025 at 10.30 A.M.** as per the details given below

College Name	Available Branch codes in M.Tech
Bapatla Engineering College	NUCADM, NUCMSP, NUCSEG, NUPWSS and NUSTRC

Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener, PGECET-2025. The seats of the not reported candidates will also be considered for spot admissions, if they do not report to the Principal.

Applications are invited from the candidates for admission into **1st year M.Tech** courses under category 'B'.

Branch	Approved Intake	Category 'B' seats
STRUCTURAL ENGINEERING	6	1
COMPUTER SCIENCE AND ENGINEERING	6	1
COMMUNICATION ENGINEERING AND SIGNAL PROCESSING	6	1
POWER SYSTEMS	6	1
CAD CAM ENGINEERING	6	1

Registration fee is Rs.1,000/- cash or Demand Draft in favor of Principal, Bapatla Engineering College, Bapatla. Applications can be obtained from college office or download from college website **www.becbapatla.ac.in.** Last date for submission of filled applications is **18.11.2025 by 4.00P.M.**

PGCET-2025 SPOT ADMISSIONS

Post graduation **M.Sc course (Organic Chemistry)** seats available for spot admission. Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener.

BAPATLA, Date : 14-11-2025 Sd/. SECRETARY, BAPATLA EDUCATION SOCIETY

బసిరెడ్డిపల్లిలో స్వామిత్ర గ్రామ సభ

విశాలాంధ్ర -దర్శి: దర్శి మండలం బసిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీలో స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి డిడిఓ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ ఇల్లు / స్థలాలకు సిబ్బంది కొలిచి జారీచేసిన నోటీసులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని అన్నారు.ప్రజలు అందరూ వంద శాతం ఆన్లైన్ లో కట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి ఈ ఓ ఆర్ డి సుధాకర్ ,గ్రామ ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి , పంచాయితీ అభివృద్ధి అధికారి గోపాల్ ,సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-దర్శి: దర్శి మండలం వెంకటాచలం పల్లి గ్రామ సచివాలయాన్ని కనిగిరి డివిజన్ డివిఎల్‌డిఓ కె. శ్రీనివాస రెడ్డి , డిప్యూటీ ఎంపీడీవో ఎ. సుధాకర్, దర్శి మండల పరిధిలోని వెంకటాచలంపల్లి, చందలూరు గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందికి జి.ఎస్.డబ్ల్యుఎస్ సర్వేలపై తగు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత-పచ్చదనం అందరి బాధ్యత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పరిసరాల పరిశుభ్రత పచ్చదనం అందరి బాధ్యతని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పరిశుభ్రత, పచ్చదనం పై స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు, వివోఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు .ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అందరి ఇండ్ల పరిసరాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు పరిశు భ్రత పచ్చదనంపై మాస్టర్ ట్రైనర్ నాగంపల్లి పంచాయితీ కార్యదర్శి సిహెచ్ తిరుపతి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు, వివోఏలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కందులకు తెలుగుతమ్ముళ్ల ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఈ నెల 17వ తేదీన సోమవారం మార్కాపురంలో వారి స్వగృహంలో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. కొనకనమిట్ల మండల తెలుగు తమ్ముళ్లు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, టిడిపి అధ్యక్షుడు ఎం.బాబురావు ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జవ్వాజి భాషాపతి నాయుడు, వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కవల్ కుందూరు కాశిరెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు నారాయణరెడ్డి కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మండల సమీపంలోని దొనకొండ అడ్డరోడ్డు సెంటర్, మండల కేంద్రమైన కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయం నుంచి గ్రామం ముగింపు వరకు కందుల ఫ్లెక్సీలు భారీ ఎత్తున కట్టారు. బస్టాండ్ సెంటర్లోని స్తంభాలకు ,బస్టాండ్ సెంటర్‌లో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మన పరిశుభ్రతే మన ఆరోగ్యం

ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

విశాలాంధ్ర - కనిగిరి : ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కనిగిరిలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ మన పరిశుభ్రతే మన ఆరోగ్యం అనే సందేశాన్ని స్పష్టంగా తెలియజేశారు. పరిశుభ్రత వ్యక్తిగత, కుటుంబ, సమాజ ఆరోగ్యానికి పునాది అని పేర్కొంటూ చిన్న వయసులోనే పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహనను పెంపొం దించుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. పరిశుభ్రతపై ప్రత్యేక డెమో ఇవ్వడంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీటి సంరక్షణ, వ్యక్తిగత హైజీన్ మొదలైన అంశాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలు, పాఠశాలలు శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తు పౌరులైన విద్యార్థులు పరిశుభ్రతపై సృజనాత్మక భావన కలిగి శుభ్రత రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ఎస్ఐ టి.కిషోర్ బాబు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై టి.కిషోర్ బాబు అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటువంటి ఆటో, వ్యాను, టాక్సీడ్రైవర్లు యూనిఫామ్, లైసెన్సులతో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రములు కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని హెచ్చరించారు. హెల్మెట్/సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, సెల్ ఫోన్ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడప రాదని తెలిపారు. అట్లు నడిపిన యెడల జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

అన్నదానాన్ని ప్రారంభించిన బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలో వెలసి ఉన్న హరిహరపుత్ర శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి అన్నదానం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 15వ తేదీ నుండి జనవరి 15వ తేదీ వరకు ఉచిత అన్నదాన కార్యక్రమం అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, ధర్మపత్ని విజయలక్ష్మి, మోపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు ధర్మపత్ని ప్రమీల వారి ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప మాల భక్తులకు, ఆంజనేయ స్వామి మాల భక్తులకు, భవాని మాల భక్తులకు, వెంకటేశ్వర స్వామి మాల భక్తులకు అన్నదాన కార్యక్రమం బైరెడ్డి, దారపనేని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య, రాచూరి సురేష్, ఓగూరి నరసింహారావు, రోశయ్య స్వామి, గోగినేని వెంకటేశ్వర్లు, తిరివీధి హజరత్, దారపనేని నరసింహానాయుడు, యరశింగు రాయుడు, కావిటి నాగేశ్వరరావు దంపతులు, జాజం హరికృష్ణ, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని గ్రంథపాల కుడు ఆళ్ల భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని గ్రంథాలయంలో విద్యార్థులకు భాగవతం పురాణాలు రామాయణం మహా భారతం కాంపిటేషన్ బుక్స్ అందజేసి పిల్లలు కథలు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రంథాలయాలలో అందుబాటులో ఉన్న రకరకాల పుస్తకాలను వినియో గించుకుని విజ్ఞానాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు ఎస్ఐ కుర్చీలు బహూకరణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కావలి టూ టౌన్ ఎస్ఐ యామర్తి వెంకటేశ్వర్లు పది కుర్చీలను బహూకరించారు. తాళ్లూరు మండలంలోని గంగవరం కు చెందిన దివంగత టీచర్ నుసుం నాగిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన శిష్యులు ఎస్సై యామర్తి వెంకటేశ్వర్లు కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎల్.మాధవి లత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె. లక్ష్మీరాజ్యం, ఎస్. శరత్ బాబు, కె ఎస్ ఆర్ కోటేశ్వరరావు, కే శ్రీనివాసరావు, టి. బాలసుబ్బయ్య, బి ఏ వి ఆర్ కళ్యాణి, ఎస్కే మస్తాన్వలి, పివి పద్మావతి, కే సుభాషిని, జి. కొండమ్మ, కే దినేష్ కుమార్, ఏ ఏడుకొండలు, ఐ సోమశేఖర్ రెడ్డి, కే ప్రణతి, బి. సురేంద్రబాబు, కే శ్రీను, బి పార్వతి, ఎం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సమావేశం

విశాలాంధ్ర-దర్శి: దర్శి యూటీయఫ్ కార్యాలయంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సమావేశం ఎం. ఎలమందరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. శేషయ్య మాట్లాడుతూ కేవలం రిటైర్డ్ ఉద్యోగులు ఉపాధ్యాయులకే గాక ఐపిఎఫ్ 95 ఉద్యోగులు ఇతర సంస్థల్లో పనిచేస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. గౌరవ సలహాదారుడు మేగడ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్సి ప్రకటించాలని, పిఆర్సి అరియర్లు కరువు భత్యం గ్రావిటీ చెల్లించాలని పిఎఫ్ ఏపీజిఎల్ ఐజిఎస్ క్లోజర్లు చెల్లించాలని ఈనెల 15న జిల్లాలో ధర్నా చేయనున్నట్టు తెలిపారు. ఈ ధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు. డిసెంబర్ 9 10వ తేదీలలో ఢిల్లీలో జరిగే ధర్నాకు ప్రభుత్వ పెన్షనర్స్ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

విశాలాంధ్ర-పీసీపల్లి : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎంపీడీవో జీవీ కృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో వ్యక్తిగత సామాజిక పరిశు భ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పంచాయితీ సెక్రటరీ రాంప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, కోమటి గుంట్ల వీరయ్య, పులి ప్రతాప్ రెడ్డి, మూలే వెంకటేశ్వర రెడ్డి, కంచర్ల వెంకయ్య బిద్దపూడి ఎబినేజర్ , పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలేశ్వరుణ్ణి దర్శించుకున్న కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ

విశాలాంధ్ర-పామూరు : అయ్యప్ప మాల ధరించిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ దైవ దర్శనాల్లో భాగంగా శనివారం తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో అరుణాచలేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల చే ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవంతో జీవనం సాగించవచ్చని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. శనివారం సంతనూతలపాడు మండలం, మద్దులూరు గ్రామ పంచాయతీలో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, స్థానిక శాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా శనివారం సంతనూతలపాడు మండలం, ముద్దలూరు గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక శాసన సభ్యులు, అధికారులతో కలసి రావడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛత మీద ఒక కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల్లో శుభ్రత గురించి అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే వారి కుటుంబం పరిశుభ్రంగా ఉంటుందని, తద్వారా సమాజమంతా పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయడం వలన దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు కలిగిస్తాయని, తడి, పొడి చెత్తలను వేరు చేసి డస్ట్ బిన్స్ లో వేయాలని తెలిపారు. వీధులు పరిశుభ్రంగా ఉండేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఈ విషయంలో సామూహికంగా కృషి చేయాలన్నారు. వీధులు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వాతావరణం, గాలి కూడా పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, టాయిలెట్ కి వెళ్ళిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి, తినే ఆహారం కూడా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. శాసనసభ్యులు బి.ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శనివారం మద్దులూరు గ్రామానికి రావడం జరిగిదన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించడం చాలా ముఖ్యమన్నారు. అలాగే ఇంటితో పాటు పరిసరాలను ముఖ్యంగా సైడు కాలువలు, మురుగు కాలువలను ప్రతి రోజు శుభ్రంగా ఉంచుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ప్రతి ఒక్కరు శుభ్రత పాటించినట్లయితే ఆరోగ్యకరమైన జీవనం సాగించకలుగతారన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సాలువ కప్పి సన్మానించడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్, శాసనసభ్యులతో కలసి మద్దులూరు ఎస్. సి కాలనీని సందర్శించి కాలనీ ప్రజలతో మాట్లాడి, వ్యక్తిగత పరిశుభ్రత, రోజు వారీ క్లాప్ మిత్రాలకు తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం గురించి, చెత్త నిర్వహణ, తాగు నీటి వినియోగం, మరుగుదొడ్ల వినియోగం వంటి అంశాలపై స్వయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కమ్యూనిటి హాల్, బస్షెల్టర్, స్కూల్ ప్రహరి గోడ అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ఈ సమస్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి చేతుల శుభ్రతపై విద్యార్ధులకు అవగాహన కల్పించి, పిల్లలతో కలసి స్వయంగా చేతులు కడిగి పరిశీలించారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి విజయ జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, మెప్మా పిడి శ్రీహరి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

కర్లపాలెంలో బాపట్ల డీఈఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కర్లపాలెం : జిల్లా విద్యాధికారి అధికారి ఎస్.పురుషోత్తం శనివారం కర్లపాలెం ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థుల యొక్క స్థాయిని పరిశీలించారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని,పప్పు చెక్కలను,పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల పరిధిలో ఉన్న కేపి స్కూల్ని,ఎంవీ రాజుపాలెం ఉన్నత పాఠశాలను కూడా ఆయన దర్శించారు.పాఠశాలను ఉన్నతగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకి సూచనలు ఇచ్చారు.విద్యార్థులకు సాంకేతిక విద్యను,నైతిక విద్యను కూడా విద్యార్థులకి బోధించాలని సూచించారు.ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి టి.యు మనోరంజని,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఉగ్రకు మహాపుష్పయాగం ఆహ్వానం

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానం లో నేడు (16వ తేదీ) జరగనున్న కార్తీక మాసోత్సవాల వేడుకలకు సంబంధించి శ్రీ నారాయణస్వామికి శ్రీ శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామివార్లకు మహా పుష్పయాగం కార్యక్రమాల ఆహ్వాన పత్రికను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మహొత్సవాల్లో భాగంగా మహా పుష్ప యాగం కార్యక్రమానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి శ్రీ నారాయణ స్వామి ని దర్శించుకుని మహా పుష్ప యాగం కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.

సీసీ కెమేరా నిఘాలో సంగుపాలెం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంగుపాలెం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని చందోలు ఎస్సై వెంకట శివకుమార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉందని,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.యువత మాదకద్రవ్యాల అలవాట్ల నుండి దూరంగా ఉండాలని,గంజాయి-డ్రగ్స్ విక్రయం లేదా వాడకం గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఆన్‌లైన్ గేమ్స్ ఆర్థిక నష్టాలతోపాటు ప్రాణాలపైనా ప్రమాదం ఏర్పరుస్తాయని చెప్పారు. వాహనదారులు లైసెన్స్,వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, మితవేగం పాటించాలని సూచించారు. రాత్రి యువకులు రోడ్లపై తిరగవద్దని,రాత్రి పటిష్ట పహారా నిర్వహిస్తున్నామని తెలిపారు.గ్రామ భద్రత కోసం ప్రతి ఇంటికి, ప్రతి వీధికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు.అడిగిన గ్రామ సమస్యలకు ఇతర శాఖలతో సమన్వయం చేస్తూ పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి ఎస్సై శివకుమార్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కడియాల ప్రసాద్, బర్మా జాన్ బాబు,నర్రా హరికృష్ణ,వెంకట స్వామి, జయేంద్ర, బొర్రా ఫ్రాన్సిస్,నరజాల శ్రీనివాసరావు, చిన్నబ్బాయి, వడ్లమూడి పండుబాబు, గ్రామస్తులు, నాయకులు, యువకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు పుస్తక పఠన ప్రాముఖ్యతను తెలియపరిచే సమావేశాన్ని బాపట్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులకు మాదకద్రవ్యాల ఉపయోగించటం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకి తెలిపారు.గుడ్ టచ్ బాడ్ టచ్ విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యఅతిథిగా బాపట్ల విద్యాశాఖ అధికారి డి .ప్రసాద్ రావు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయలున మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయాలకు వెళ్లే అలవాటు చేసుకోవాలని,తద్వారా అక్కడ ఉన్న దేశ నాయకులకు చెందిన జీవిత చరిత్ర పుస్తకాలు చదువుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.జీవితంలో ఉన్నత స్థితికి చేరాలంటే తప్పనిసరిగా తరగతి పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదవడం వల్ల ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకోవటానికి అవకాశం ఉంటుందని,తద్వారా సమాజంలో ఉన్నత స్థితికి వెళ్లటానికి ఆస్కారం ఉంటదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఏ.శివాజీ గణేషన్,గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి శేషాద్రి నాయుడు,పట్టణ పెద్దలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-కర్లపాలెం : స్వచ్ఛ భారత్‌లో పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతలపై కూడా దృష్టి పెట్టాలని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు. మండలంలోని నల్లమోతువారిపాలెం సెగ్మెంట్‌లోని కొత్తనందాయపాలెం గ్రామంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పై కూడా విద్యార్థులు,గ్రామస్తులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పేరుతో నేలలో ప్రతి మూడవ శనివారం గ్రామాలలో స్వచ్ఛతపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకం అన్నారు.కొత్త నందాయ పాలెం గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై సంపూర్ణ అవగాహన కల్పించి,పంచాయతీ కార్యదర్శి మురళి రెడ్డి ద్వారా పిల్లలకు గ్రామస్తులకు ప్రతిజ్ఞ చేయించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి,ప్రధానోపాధ్యాయులు సంగీత బాబు,సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫైటర్ ఆఫ్ మంథాగా కమిషనర్ రమణబాబు

విశాలాంధ్ర - గిద్దలూరు : మంథా తుఫాను సమయంలో చూపిన విశేష సేవలకు గుర్తింపుగా గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ రమణ బాబుకు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని శనివారం అందించారు. ప్రకృతి విపత్తు అత్యవసర పరిస్థితుల్లో కమిషనర్ ప్రదర్శించిన నాయకత్వం, సమయోచిత నిర్ణయాలు, ప్రజలను రక్షించేందుకు తీసుకున్న సంసిద్ధత చర్యలు అధికారుల ప్రశంసలను అందుకున్నాయి. తుఫాను మంథా ప్రభావం తీవ్రంగా నమోదైన సమయంలో మున్సిపల్ పరిపాలన యంత్రాంగాన్ని అప్రమత్తంగా నిలిపి సహాయక చర్యలను వేగవంతంగా అమలు చేసిన రమణ బాబు ఫైటర్ ఆఫ్ మంథా గా జిల్లా అధికారుల అభినందనలు పొందారు. పౌరుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన వసతులు రక్షణ చర్యలు, పునరావాస కార్యక్రమాలను సమన్వయం చేసిన తీరు ఆదర్శప్రాయమైందని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా సేవలో అత్యున్నత ప్రమాణాలకు నిలువెత్తు నిదర్శనంగా రమణ బాబు సేవలు నిలిచాయని తెలియజేస్తూ కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ పి. రాజా బాబు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రశంస పత్రాన్ని అందుకున్న కమిషనర్ కమిషన్ రమణబాబును గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి మునిసిపల్ సిబ్బంది పలువు రాజకీయ నాయకులు అభినందించారు.